Time : 3 Hours

B

Marks : 160

**Instructions :**

(i) Each question carries *one* mark.
ప్రతి ప్రశ్నకు ఒక మార్కు కలదు.

(ii) Choose the correct or most appropriate answer from the given options to the following questions and darken, with blue/black ball point pen the corresponding digit 1, 2, 3 or 4 in the circle pertaining to the question number concerned in the OMR Answer Sheet, separately supplied to you.
దిగువ ఇచ్చిన ప్రతి ప్రశ్నకు ఇవ్వబడిన వాటిలో సరియైన సమాధానమును ఎన్నుకొని దానిని సూచించే అంకె 1, 2, 3 లేక 4 వేరుగా ఇచ్చిన OMR సమాధాన పత్రములో ప్రశ్నకు సంబంధించిన సంఖ్యగల పేటికను బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్ను ఉపయోగించి నింపవలెను.

---

## BOTANY

1. In Bentham and Hooker's system of classification, the sub-class Polypetalae and Gamopetalae have the cohorts in the ratio of
బెంథామ్, హుకర్ వర్గీకరణ వ్యవస్థలో, పాలిపెటాలె మరియు గామోపెటాలె ఉపతరగతులు ఈ క్రింది నిష్పత్తిలో కోహార్ట్లను కలిగి ఉంటాయి
(1) 3 : 2 (2) 1 : 1 (3) 2 : 1 (4) 2 : 3

---

2. In which of the following plants, pollen is released before the stigma becomes receptive in the same flower ?
(1) *Solanum* (2) *Allium* (3) *Colchicum* (4) *Datura*
ఒక పుష్పంలోని కీలాగ్రం పక్వదశకు చేరక ముందే అదే పుష్పంలోని పుప్పొడి విడుదల కావడం, ఈ క్రింది మొక్కలలో దేనిలో కనిపిస్తుంది?
(1) సొలానమ్ (2) అలియమ్ (3) కాల్చికమ్ (4) దతూర

---

3. Chromosome number in the endosperm cell of plant 'A' and in the root apical meristem cell of plant 'B' together equal the chromosome number in the shoot apical meristem cell of Apple. Plants A and B respectively are
(1) Rice, Maize (2) Maize, *Haplopappus*
(3) Rice, Potato (4) Rice, *Haplopappus*
'A' మొక్క అంకురచ్ఛద కణంలోని క్రోమోజోముల సంఖ్య మరియు 'B' మొక్క వేరు అగ్ర విభాజ్యకణజాలంలోని కణం క్రోమోజోముల సంఖ్య కలిపి ఆపిల్ ప్రకాండ అగ్ర విభాజ్యకణజాల కణంలోని క్రోమోజోముల సంఖ్యకు సమానంగా ఉంటుంది. A మరియు B మొక్కలు వరుసగా
(1) వరి, మొక్కజొన్న (2) మొక్కజొన్న, హాప్లోపాపస్
(3) వరి, బంగాళదుంప (4) వరి, హాప్లోపాపస్

---

**Rough Work**



ZOLLEGE.in

B

4. There are 20% Adenines among the bases in a DNA fragment measuring 6.8 nm in length. The number of pentoses, nitrogen base pairs, phosphate groups and hydrogen bonds in this DNA fragment are respectively

6·8 nm పొడవు గల ఒక DNA ఖండితంలోని క్షారాలలో 20% అడినిన్‌లు గలవు. ఈ DNA ఖండితంలోని పెంటోస్‌లు, నత్రజని క్షార జతలు, ఫాస్ఫేట్ సమూహాలు మరియు హైడ్రోజన్ బంధాల సంఖ్యలు వరుసగా

(1) 40, 20, 40, 52 (2) 52, 20, 20, 40 (3) 40, 52, 40, 20 (4) 20, 40, 52, 40

---

5. Match the following lists

| List-I | List-II |
|---|---|
| (A) $G_1$ phase | (I) Replication of DNA |
| (B) S phase | (II) Quiescent stage |
| (C) $G_2$ phase | (III) Condensation of chromatin |
| (D) $G_0$ phase | (IV) Protein synthesis |
| | (V) Interval between mitosis and initiation of DNA replication |

ఈ క్రింది జాబితాలను జతపరచండి

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) $G_1$ దశ | (I) DNA ప్రతికృతి |
| (B) S దశ | (II) శాంతదశ |
| (C) $G_2$ దశ | (III) క్రొమాటిన్ సంగ్రహణం |
| (D) $G_0$ దశ | (IV) ప్రోటీన్ సంశ్లేషణ |
| | (V) సమ విభజనకు, DNA ప్రతికృతి ఆరంభానికి మధ్య విరామదశ |

The correct answer is

ఇది సరియైన సమాధానము

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (V) | (II) | (III) | (IV) |
| (2) | (III) | (V) | (I) | (II) |
| (3) | (V) | (IV) | (I) | (III) |
| (4) | (V) | (I) | (IV) | (II) |

---

**Rough Work**



ZOLLEGE.in

6. Match the following lists

| List-I | List-II |
|---|---|
| (A) Golgi apparatus | (I) Conversion of lipids to carbohydrates |
| (B) Glyoxysomes | (II) Catabolism of long chain fatty acids |
| (C) Peroxisomes | (III) Formation of glycoproteins and glycolipids |
| (D) Endoplasmic reticulum. | (IV) Synthesis of lipids |
| | (V) Osmoregulation |

ఈ క్రింది జాబితాలను జతపరచండి

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) గాల్జీ పరికరం | (I) లిపిడ్‌లను కార్బోహైడ్రేట్‌లుగా మార్పుట |
| (B) గ్లైఆక్సిసోమ్‌లు | (II) దీర్ఘ శృంఖల ఫాటీ ఆమ్లాల విచ్ఛిన్న క్రియ |
| (C) పెరాక్సిసోమ్‌లు | (III) గ్లైకో ప్రోటీన్‌లు, గ్లైకోలిపిడ్‌లు ఏర్పడుట |
| (D) అంతర్జీవ ద్రవ్యజాలం | (IV) లిపిడ్‌ల సంశ్లేషణ |
| | (V) ద్రవాభిసరణ చర్యల నియంత్రణ |

The correct answer is

ఇది సరియైన సమాధానము

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (II) | (III) | (V) | (I) |
| (2) | (IV) | (V) | (I) | (II) |
| (3) | (V) | (IV) | (II) | (III) |
| (4) | (III) | (I) | (II) | (IV) |

7. Which one of the following characters is not found in transverse section of monocot stem?

(1) Starch sheath (2) Sclerenchymatous bundle sheath

(3) Lysigenous cavity (4) Sclerenchymatous hypodermis

ఈ క్రింది లక్షణాలలో ఏ లక్షణం ఏకదళబీజకాండం అడ్డుకోతలో కనిపించదు?

(1) పిండి పొర (2) దృఢకణజాలయుత పుంజపు పొర

(3) లయజాత కుహరం (4) దృఢకణజాలయుత అధశ్చర్మం

8. A taxon is observed. Himgiri variety which is resistant to hill bunt disease belongs to this taxon. In this taxon, pollen grains lose viability within 30 minutes of their release from anthers. The taxon belongs to the order

(1) Poales (2) Sapindales (3) Polemoniales (4) Rosales

ఒక టాక్సాన్‌ను పరిశీలించడం జరిగింది. హిల్ బంట్ వ్యాధికి ప్రతిరోధకతను చూపే హిమ్‌గిరి రకం ఈ టాక్సాన్‌కు చెందుతుంది. ఈ టాక్సాన్‌లో పరాగరేణువులు పరాగకోశాల నుంచి విడుదలైన 30 నిముషాలలోనే తమ మొలకెత్తే శక్తిని కోల్పోతాయి. ఈ టాక్సాన్ ఈ క్రమానికి చెందుతుంది

(1) పోయేలిస్ (2) సాపిండేలిస్ (3) పాలీమోనియేలిస్ (4) రోజేలిస్

Rough Work



ZOLLEGE.in

9. Identify the wrong combination :
(1) *Marchantia* — Pseudo-elaters (2) *Dryopteris* — Rhizome
(3) *Cycas* — Coralloid roots (4) *Volvox* — Colonial form
సరికాని మేళవింపును గుర్తించండి :
(1) మార్కాంషియా - అన్నత ఇలేటర్‌లు (2) డ్రయాప్టెరిస్ - కొమ్ము
(3) సైకస్ - ప్రవాళాభ వేర్లు (4) వాల్వాక్స్ - సహనివేశ రూపం

10. Match the following lists

| List-I | List-II |
|---|---|
| (A) Micrographia | (I) Skoog |
| (B) Technique of plant tissue culture | (II) Bessey |
| (C) Phylogenetic classification | (III) Joseph Priestly |
| (D) Absorption of toxic gases by plants | (IV) Robert Hooke |
| | (V) Stephan Hales |

ఈ క్రింది జాబితాలను జత పరుచుము

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) మైక్రోగ్రాఫియా | (I) స్కూగ్ |
| (B) మొక్క కణజాల వర్ధన పద్ధతి | (II) బెస్సి |
| (C) వర్గ వికాస వర్గీకరణ | (III) జోసెఫ్ ప్రీస్లి |
| (D) మొక్కలు విషపూరిత వాయువులను శోషించడం | (IV) రాబర్ట్ హుక్ |
| | (V) స్టీఫెన్ హేల్స్ |

The correct match is
ఇది సరిదైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (III) | (II) | (V) | (IV) |
| (2) | (IV) | (III) | (II) | (I) |
| (3) | (II) | (I) | (IV) | (V) |
| (4) | (IV) | (I) | (II) | (III) |

11. *Trichodesmium erythrium* which gives colour to red sea is a
(1) Brown alga (2) Green alga
(3) Blue green alga (4) Red alga
ఎర్ర సముద్రానికి రంగును కల్గజేసే ట్రైకోడెస్మియం ఎరిథ్రియం ఒక
(1) గోధుమ వర్ణ శైవలం (2) ఆకుపచ్చ శైవలం
(3) నీలి ఆకుపచ్చ శైవలం (4) ఎరుపు వర్ణ శైవలం

**Rough Work**



ZOLLEGE.in

12. Identify the characters of mustard, chilli, cauliflower respectively
   (1) Axile placentation, tricarpellary gynoecium, sessile flowers
   (2) Inferior ovary, zygomorphic flower, corymb
   (3) Whorled phyllotaxy, unilocular ovary, production of flowers at the same node of the peduncle
   (4) Hypogynous flower, unilocular ovary, corymb

   ఆవ, మిరప, కాలీఫ్లవర్‌లోని లక్షణాలను వరుసగా గుర్తించండి
   (1) స్థంభ అండన్యాసం, త్రిఫలదళ అండకోశం, వృంత రహిత పుష్పాలు
   (2) నిమ్న అండాశయం, పాక్షిక సౌష్ఠవ యుత పుష్పం, సమశిఖి
   (3) చక్రీయ పత్ర విన్యాసం, ఏకబిలయుత అండాశయం, పుష్ప విన్యాసవృంత ఒకే కణుపు వద్ద పుష్పాల ఉత్పత్తి జరగడం
   (4) అండకోశాధఃస్థిత పుష్పం, ఏకబిలయుత అండాశయం, సమశిఖి

---

13. Four plants (A, B, C, D) are observed. 'A' has cartilagenous endocarp in the fruit and fleshy thalamus as chief edible part. 'B' has caryopsis fruit with endosperm as the chief edible part. In 'C', each carpel of apocarpous gynoecium develops into a fruitlet and its mesocarp and endocarp are the chief edible parts. 'D' has syconus fruit with edible fleshy peduncle. To which families A, B, C and D belong respectively ?
   (1) Rosaceae, Poaceae, Annonaceae, Moraceae
   (2) Annonaceae, Rosaceae, Moraceae, Rutaceae
   (3) Solanaceae, Cucurbitaceae, Anacardiaceae, Moraceae
   (4) Rutaceae, Anacardiaceae, Rosaceae, Fabaceae

   నాలుగు మొక్కలను (A, B, C, D) పరిశీలించడం జరిగింది. 'A' గట్టిగా సాగే భాగంగా ఉండే అంతఃఫలకవచంతో ఉండే ఫలాన్ని మరియు రసభరిత పుష్పాసనాన్ని ముఖ్యమైన తినే భాగంగాను కలిగి ఉంటుంది. 'B' అంకురచ్ఛదం ప్రధానమైన తినే భాగంగా ఉండే కవచ బీజకాన్ని కలిగి ఉంటుంది. 'C' లో అసంయుక్త అండకోశంలోని ప్రతిఫలదళం ఒక చిరుఫలంగా అభివృద్ధి చెంది ఉంటుంది. దీనిలో మధ్య ఫలకవచం, అంతఃఫలకవచం ప్రధానమైన తినే భాగాలుగా ఉంటాయి. 'D' మొక్క తినే కండగల పుష్ప విన్యాసవృంతంతో ఉండే సైకోనస్ ఫలాన్ని కలిగి ఉంటుంది. A, B, C మరియు Dలు వరుసగా ఏ కుటుంబానికి చెందుతాయి?
   (1) రోజేసి, పోయేసి, అనొనేసి, మోరేసి
   (2) అనొనేసి, రోజేసి, మోరేసి, రూటేసి
   (3) సొలనేసి, కుకుర్బిటేసి, అనకార్డియేసి, మోరేసి
   (4) రూటేసి, అనకార్డియేసి, రోజేసి, ఫాబేసి

---

Rough Work



ZOLLEGE.in

14. Match the following lists

| List-I | List-II |
|---|---|
| (A) *Alstonia* | (I) Roots at lower nodes of the stem |
| (B) *Ananus sativus* | (II) Leaflets are attached at a common point in the leaf |
| (C) Sugarcane | (III) Swollen placenta |
| (D) *Bombax ceiba* | (IV) More than two leaves at every node |
| | (V) Underground lateral branches producing aerial leafy shoots |

ఈ క్రింది జాబితాలను జత పరచండి

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) ఆల్స్టోనియా | (I) కాండం యొక్క క్రింది కణుపుల వద్ద వేర్లు |
| (B) అనానస్ సెటైవస్ | (II) పత్రంలో పత్రకాలు ఒకేచోట సంలగ్నం చెంది ఉండటం |
| (C) చెరకు | (III) ఉబ్బి ఉన్న అండన్యాసస్థానం |
| (D) బొంబాక్స్ సీబా | (IV) ప్రతి కణుపు దగ్గర రెండు కంటే ఎక్కువ పత్రాలు |
| | (V) భూగర్భ పార్శ్వపు శాఖలు వాయుగత పత్రయుత శాఖలను ఏర్పరచడం |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (IV) | (II) | (V) | (I) |
| (2) | (IV) | (V) | (I) | (II) |
| (3) | (V) | (III) | (I) | (II) |
| (4) | (V) | (III) | (II) | (IV) |

Rough Work



ZOLLEGE.in

15. Identify the wrong pair of statements

(I) Number of stamens in 5 flowers of *Allium* is equal to those in 5 flowers of *Solanum*.

(II) The microsporangia of *Hibiscus* and *Asparagus* are having 80 pollen grains each. Then the ratio of the number of pollen grains produced from each stamen of these two plants is 1 : 1.

(III) The ratio of the number of stamens in the flowers of *Pisum* and *Datura* is 2 : 1.

(IV) The number of carpels in a flower of *Smilax* is equal to the number of carpels in a cyathium inflorescence.

సరికాని వ్యాఖ్యల జతలను గుర్తించండి

(I) అలియమ్‌లోని 5 పుష్పాలలోని కేసరాల సంఖ్య సొలానమ్‌లోని 5 పుష్పాలలోని కేసరాల సంఖ్యకు సమానంగా ఉంటుంది.

(II) హైబిస్కస్, ఆస్పరాగస్‌లోని ప్రతి సూక్ష్మ సిద్ధబీజాశయంలో 80 పరాగరేణువులు ఉన్నాయి. ఈ రెండు మొక్కలలో ఒక్కొక్క కేసరం నుంచి ఉత్పత్తి అయ్యే పరాగ రేణువుల సంఖ్యా నిష్పత్తి 1 : 1గా ఉంటుంది.

(III) పైసమ్, దతూర పుష్పాలలోని కేసరాల సంఖ్య యొక్క నిష్పత్తి 2 : 1గా ఉంటుంది.

(IV) స్మైలాక్స్ ఒక పుష్పంలోని ఫలదళాల సంఖ్య ఒక సయాథియమ్ పుష్పవిన్యాసంలోని ఫలదళాల సంఖ్యకు సమానంగా ఉంటుంది.

(1) (II), (III) (2) (III), (IV) (3) (I), (IV) (4) (I), (II)

---

16. Wind pollinated plants generally do not show the following character

(1) Flowers are large and colourful (2) Feathery stigma

(3) Single ovule in the ovary (4) Well exposed stamens

వాయు పరాగ సంపర్కం జరుపుకొనే మొక్కలు సాధారణంగా ఈ లక్షణాన్ని చూపించవు

(1) పుష్పాలు పెద్దవిగా, రంగులతో ఉండటం (2) ఈకవంటి కీలాగ్రం

(3) అండాశయంలో ఒకే అండం ఉండటం (4) బహిర్గతమైన కేసరాలు

---

Rough Work



ZOLLEGE.in

17. Identify the pair of wrong statements in the following

(I) Intine of pollen grain is made up of sporopollenin.

(II) Pollen grains are well preserved as fossils because of the presence of sporopollenin.

(III) Enzymes can degrade the organic material of the exine of pollen grain.

(IV) Sporopollenin can withstand high temperatures, strong acids and alkali.

ఈ క్రింది వాటిలో సరికాని వాక్యాల జతలను గుర్తించండి

(I) పరాగరేణువు యొక్క అంతర సిద్ధబీజకవచం స్పోరోపొలెనిన్‌తో ఏర్పడి ఉంటుంది

(II) స్పోరోపొలెనిన్ ఉండటం వల్ల పరాగరేణువులు శిలాజాలుగా భద్రపరచబడతాయి

(III) ఎన్‌జైమ్‌లు పరాగరేణువు బాహ్య సిద్ధబీజకవచంలో ఉండే సేంద్రియ పదార్థాన్ని కరగించగలవు

(IV) స్పోరోపొలెనిన్ అధిక ఉష్ణోగ్రతలను, బలమైన ఆమ్లాలను, క్షారాలను తట్టుకోగలదు

(1) (II), (III) (2) (III), (IV) (3) (I), (III) (4) (I), (II)

---

18. Study the following lists

| List-I | List-II |
|---|---|
| (A) BOD | (I) Treatment of sewage |
| (B) KVIC | (II) Measure of organic matter in water |
| (C) LAB | (III) Biological methods for controlling plant diseases |
| (D) STPs | (IV) Increases vitamin $B_{12}$ |
| | (V) Production of Biogas |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) BOD | (I) మురుగు నీటిని పరిశుద్ధపరచుట |
| (B) KVIC | (II) నీటిలోని కర్బన పదార్థాన్ని తెలుసుకొనే పరిమాణం |
| (C) LAB | (III) మొక్కల వ్యాధుల నియంత్రణకు ఉపయోగించే జీవ నియంత్రణ విధానాలు |
| (D) STPs | (IV) విటమిన్ $B_{12}$ను పెంచడం |
| | (V) బయోగ్యాస్ ఉత్పత్తి |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (II) | (V) | (IV) | (I) |
| (2) | (IV) | (III) | (II) | (V) |
| (3) | (V) | (II) | (III) | (I) |
| (4) | (II) | (I) | (IV) | (V) |

---

Rough Work



ZOLLEGE.in

B

19. Identify the correct pair of combination

| | | | | |
|---|---|---|---|---|
| (I) Parbhani Kranti | — | Resistance to Virus | — | Bhindi |
| (II) Pusa Gaurav | — | Resistance to Aphids | — | Mustard |
| (III) Pusa Sadabahar | — | Resistance to fruit borer | — | Cow pea |
| (IV) Pusa Shubhra | — | Resistance to white rust | — | Cauliflower |

సరియైన మేళవింపు జతను గుర్తించండి

| | | | | |
|---|---|---|---|---|
| (I) పర్భని క్రాంతి | — | వైరస్‌కు ప్రతిరోధకత | — | బెండ |
| (II) పూసా గౌరవ్ | — | అఫిడ్స్‌కు ప్రతిరోధకత | — | ఆవ |
| (III) పూసా సదాబహర్ | — | ఫలం తొలిచే కీటకాలకు ప్రతిరోధకత | — | బొబ్బర్లు |
| (IV) పూసా శుభ్ర | — | తెల్లటి కుంకుమ తెగులుకు ప్రతిరోధకత | — | కాలీఫ్లవర్ |

(1) (I), (III) (2) (II), (III) (3) (II), (IV) (4) (I), (II)

---

20. Study the following lists

| List-I | List-II |
|---|---|
| (A) RNAi | (I) Cotton bollworms |
| (B) ELISA | (II) Early detection of HIV |
| (C) PCR | (III) Meloidegyne resistance |
| (D) Cry I Ab | (IV) Antigen-Antibody interaction |
| | (V) Corn borer |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) RNAi | (I) ప్రత్తి కాయతొలిచే పురుగు |
| (B) ELISA | (II) HIVని ప్రాథమిక దశలో తెలుసుకోవడం |
| (C) PCR | (III) మెలోయిడిగైనికు ప్రతిరోధకత |
| (D) Cry I Ab | (IV) ప్రతిరక్షక జనకం - ప్రతిరక్షకం పరస్పర చర్య |
| | (V) కార్న్ బోరర్ (Corn borer) |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (V) | (I) | (III) | (II) |
| (2) | (III) | (IV) | (II) | (V) |
| (3) | (IV) | (III) | (I) | (V) |
| (4) | (II) | (III) | (V) | (IV) |

---

Rough Work



ZOLLEGE.in

21. Assume that the occurrence of nitrogen bases in adjacent positions in a DNA strand is random. Identify the minimum number of nucleotides in a DNA strand where GAAT can occur once on the basis of probability ?

DNA పోచలో నత్రజని క్షారాలు ప్రక్క ప్రక్కనే ఉండటం అనేది యాదృచ్ఛికం అనుకోండి. సంభావ్యత ఆధారంగా GAAT క్రమం ఒకసారే ఉండటానికి అవకాశం గల DNA పోచలో ఉండే న్యూక్లియోటైడ్‌ల కనిష్ఠ సంఖ్యను గుర్తించండి

(1) 1024 (2) 512 (3) 256 (4) 4096

---

22. Some foreign DNA fragment is attached to Cla I site of pBR322. This recombinant vector is used to transform *Escherichia coli* host cells. The cells subjected to transformation are plated on two different media—one containing ampicillin and the other containing tetracycline. The transformed cells containing the recombinant vector

(1) will grow on ampicillin but not on tetracycline containing medium

(2) will grow on both tetracycline containing and ampicillin containing media

(3) will not grow on either tetracycline containing or ampicillin containing media

(4) will grow on tetracycline but not on ampicillin containing medium

విజాతీయ DNAను pBR322లో ఉన్న ClaI స్థానం వద్ద అతుకుకొనేటట్లు చేసారు. ఈ పునఃసంయోజక వాహకం ఎశ్చరీషియా కోలై కణాల పరివర్తనకై వాడబడినది. పరివర్తన చెందిన కణాలు రెండు వేరు వేరు యానకాల మీద - ఒకటి ఆంపిసిలిన్ కలిగియున్నది, రెండవది టెట్రాసైక్లిన్ కలిగియున్నది - మలాము చేయబడ్డాయి. పునఃసంయోజక వాహకాన్ని కలిగిన పరివర్తన చెందిన కణాలు

(1) ఆంపిసిలిన్ కలిగిన యానకం మీద పెరుగుతాయి, కాని టెట్రాసైక్లిన్ కలిగిన యానకం మీద పెరగవు

(2) టెట్రాసైక్లిన్ కలిగిన మరియు ఆంపిసిలిన్ కలిగిన యానకాల రెండింటి మీద పెరుగుతాయి

(3) టెట్రాసైక్లిన్ కలిగిన యానకం మీద కాని, ఆంపిసిలిన్ కలిగిన యానకం మీద కాని పెరగవు

(4) టెట్రాసైక్లిన్ కలిగిన యానకం మీద పెరుగుతాయి, కాని ఆంపిసిలిన్ కలిగిన యానకంపై పెరగవు

---

**Rough Work**



ZOLLEGE.in

23. Identify the correct pair of combinations

(I) $^{14}C$ — Distinction between PS I and PS II

(II) $^{15}N$ — Semiconservative replication of DNA

(III) $^{35}S$ — Polypeptide synthesis

(IV) $^{32}P$ — Identification of chemical nature of genetic material

సరియైన మేళవింపుల జతను గుర్తించండి

(I) $^{14}C$ — PS I, PS II మధ్య తేడా

(II) $^{15}N$ — అర్ధసంరక్షక DNA ప్రతికృతి

(III) $^{35}S$ — పాలీపెప్టైడ్ సంశ్లేషణ

(IV) $^{32}P$ — జన్యు పదార్థ రసాయనిక స్వభావాన్ని గుర్తించడం

(1) (I), (III) (2) (II), (III) (3) (II), (IV) (4) (I), (II)

---

24. Study the following lists

| List-I | List-II |
|---|---|
| (A) Exon | (I) Site for binding of RNA polymerase |
| (B) Capping | (II) Coding sequence |
| (C) Tailing | (III) Lagging strand |
| (D) Promoter | (IV) Methyl guanosine triphosphate |
| | (V) Adenylate residues |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) ఎక్సాన్ | (I) RNA పాలిమరేజ్ బంధించబడే స్థానం |
| (B) కాపింగ్ | (II) సంకేత అనుక్రమాలు |
| (C) టైలింగ్ | (III) వెనకబడిన పోచ |
| (D) ప్రమోటర్ | (IV) మిథైల్ గ్వానోసైన్ ట్రైఫాస్ఫేట్ |
| | (V) అడినైలేట్ అవశేషాలు |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (IV) | (II) | (III) | (I) |
| (2) | (II) | (IV) | (V) | (I) |
| (3) | (II) | (IV) | (I) | (V) |
| (4) | (III) | (I) | (II) | (IV) |

---

**Rough Work**



ZOLLEGE.in

25. If the codon GGU is reversed, the resulting codon will code for this amino acid
GGU సంకేతం తిరగబడితే వచ్చే సంకేతం ఈ అమైనో ఆమ్లానికి సంకేతంగా ఉంటుంది

(1) Thr (2) Tyr (3) Trp (4) Leu

---

26. Tall (T) is completely dominant over dwarf (t). Red flower colour (R) is incompletely dominant over white (r), the heterozygote being pink. Plant having genotype of Tt Rr is self pollinated. What would be the proportion of plants with dwarf and pink characters in its progeny ?
పొడవు లక్షణం (T), పొట్టి (t) లక్షణం మీద పూర్తిగా బహిర్గతంగా ఉంటుంది. పుష్పాల ఎరుపురంగు (R) తెలుపురంగు (r) మీద అసంపూర్ణ బహిర్గతంగా ఉంది. విషమ యుగ్మజం గులాబీరంగును కలిగిస్తుంది. Tt Rr జన్యురూపం కలిగిన మొక్కలో స్వపరాగ సంపర్కం జరపబడింది. దీని సంతతిలో పొట్టి మరియు గులాబీ లక్షణాలున్న మొక్కల వంతు ఎంత ఉంటుంది?

(1) $\frac{3}{16}$ (2) $\frac{2}{16}$ (3) $\frac{1}{16}$ (4) $\frac{9}{16}$

---

27. A cross between two tall garden pea plants produced all tall plants. The possible genotypes of the parents are
రెండు పొడవు తోట బఠానీ మొక్కలను సంకరణ జరిపినప్పుడు అన్నీ పొడవు మొక్కలే ఉత్పత్తి అయినాయి. జనక మొక్కలలో అవకాశమున్న జన్యు రూపాలు

(I) TT, TT

(II) TT, Tt

(III) Tt, tt

(IV) Tt, Tt

The correct answer is
ఇది సరియైన జవాబు

(1) (II), (III) (2) (III), (IV) (3) (I), (IV) (4) (I), (II)

---

**Rough Work**



ZOLLEGE.in

28. Identify the correct pair of combination

(I) Viroid — Bovine Spongiform Encephalitis

(II) Prion — Creutzfeldt-Jakob disease

(III) Measles virus — Glycoprotein projections

(IV) Rabies virus — Polyhedral symmetry

సరియైన మేళవింపు గల జతను గుర్తించండి

(I) వైరాయిడ్ — బొవైన్ స్పాంజిఫామ్ ఎన్‌సెఫాలైటిస్

(II) ప్రియాన్ — క్రట్జ్‌ఫెల్డ్ - జాకబ్ వ్యాధి

(III) మీసిల్స్ వైరస్ — గ్లైకోప్రోటీన్‌లతో నిర్మితమైన నిర్మాణాలు

(IV) రేబిస్ వైరస్ — బహు భుజాకృతి సౌష్ఠవం

(1) (II), (III) (2) (III), (IV) (3) (I), (III) (4) (I), (II)

29. Beggiotoa is a

(1) Chemoheterotroph (2) Chemoautotroph

(3) Photoautotroph (4) Photoheterotroph

బెగ్గియోటా ఒక

(1) రసాయనపరపోషితం (2) రసాయన స్వయంపోషితం

(3) కాంతి స్వయంపోషితం (4) కాంతి పరపోషితం

30. In flowering plants, the site of perception of light/dark duration is

(1) Floral meristem (2) Stem

(3) Leaves (4) Shoot apex

పుష్పించే మొక్కలలో, కాంతి/నిష్కాంతి కాల వ్యవధిని గ్రహించే భాగము

(1) పుష్ప విభాజ్య కణజాలం (2) కాండం

(3) పత్రాలు (4) ప్రకాండ అగ్రం

Rough Work



ZOLLEGE.in

31. Study the following lists

| List-I | List-II |
|---|---|
| (A) Early seed production in conifers | (I) Indole substance |
| (B) Seed development and maturation | (II) Terpene substance |
| (C) Lateral shoot growth | (III) Volatile substance |
| (D) Root hair formation | (IV) Adenine derivative |
| | (V) Carotenoid derivative |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) కోనిఫెర్‌లలో తొందరగా విత్తన ఉత్పత్తి | (I) ఇండోల్ యోగికం |
| (B) విత్తన అభివృద్ధి, పరిపక్వత | (II) టెర్పీన్ యోగికం |
| (C) పార్శ్వ ప్రకాండ పెరుగుదల | (III) బాష్పశీల పదార్థం |
| (D) మూలకేశాలు ఏర్పడుట | (IV) అడినీన్ ఉత్పన్నం |
| | (V) కెరోటినాయిడ్ ఉత్పన్నం |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (IV) | (III) | (II) | (I) |
| (2) | (III) | (I) | (V) | (II) |
| (3) | (II) | (V) | (IV) | (III) |
| (4) | (II) | (I) | (V) | (IV) |

Rough Work



ZOLLEGE.in

B

32. **Assertion (A) :** The RQ value of fats is less than one.

**Reason (R) :** The amount of $CO_2$ released is less than the $O_2$ consumed when fats are used in respiration.

The correct answer is

(1) Both (A) and (R) are true but (R) is not the correct explanation of (A).

(2) (A) is true but (R) is false.

(3) (A) is false but (R) is true.

(4) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A).

నిశ్చితం (A) : కొవ్వుల RQ విలువ ఒకటి కన్నా తక్కువగా ఉంటుంది.

కారణం (R) : కొవ్వులు శ్వాసక్రియలో పాల్గొన్నప్పుడు విడుదల చేయబడే $CO_2$ వినియోగించుకోబడే $O_2$ కంటే తక్కువ.

ఇది సరియైన జవాబు

(1) (A) మరియు (R) రెండూ సరియైనవి, కాని (A)కు (R) సరియైన వివరణ కాదు.

(2) (A) సరియైనది కాని (R) సరియైనది కాదు.

(3) (A) సరియైనది కాదు కాని (R) సరియైనది.

(4) (A) మరియు (R) రెండూ సరియైనవి. (A)కు (R) సరియైన వివరణ.

---

33. The form of carbon used for the carboxylation of phosphoenol pyruvate in $C_4$ plants is

$C_4$ మొక్కలలో ఫాస్ఫోఈనాల్ పైరువేట్ యొక్క కార్బాక్సిలేషన్‌కు ఉపయోగపడే కార్బన్ రూపం

(1) $HCO_3^-$
(2) $H_2CO_3$
(3) $C_2H_4$
(4) $CH_4$

**Rough Work**



ZOLLEGE.in

34. **Assertion (A) :** Higher yields in case of bell pepper can be achieved by growing them in carbon dioxide enriched green houses.

**Reason (R) :** Due to higher intracellular $CO_2$ concentration in bundle sheath cells RuBisCo mainly acts as carboxylating enzyme.

The correct answer is

(1) Both (A) and (R) are true but (R) is not the correct explanation of (A)
(2) (A) is true but (R) is false
(3) (A) is false but (R) is true
(4) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A)

నిశ్చితం (A) : అధిక కార్బన్‌డైఆక్సైడ్‌తో ఉండే హరిత గృహాలలో బెల్‌పెప్పర్‌ను పెంచడంవల్ల అధిక దిగుబడిని సాధించవచ్చు

కారణం (R) : పుంజపు తొడుగు కణాల కణాంతర $CO_2$ అధిక గాఢత కారణంగా, RuBisCo ప్రధానంగా కార్బాక్సిలేజ్ ఎన్‌జైమ్‌గా పనిచేస్తుంది

ఇది సరియైన జవాబు

(1) (A) మరియు (R) రెండూ సరియైనవి, కాని (A)కు (R) సరియైన వివరణ కాదు
(2) (A) సరియైనది కాని (R) సరియైనది కాదు
(3) (A) సరియైనది కాదు కాని (R) సరియైనది
(4) (A) మరియు (R) రెండూ సరియైనవి, (A)కు (R) సరియైన వివరణ

35. Identify the correct pair of statements

(I) Niacin containing coenzyme facilitates the oxidation of malate in the matrix of mitochondria.
(II) Haem is the prosthetic group for the enzyme which catalyses the carboxylation of RuBP in the stroma of chloroplast.
(III) The electron carrier between cytochrome 'C' reductase and cytochrome 'C' oxidase is attached to the inner surface of inner membrane of mitochondria.
(IV) Water splitting reaction in the lumen of thylakoid requires chlorine.

సరియైన వ్యాఖ్యల జతను గుర్తించండి

(I) నియాసిన్‌ను కలిగిన సహ ఎన్‌జైమ్ మైటోకాండ్రియా మాత్రికలో జరిగే మాలేట్ ఆక్సీకరణకు వీలు కలిగిస్తుంది
(II) హరితరేణువులోని ఆవర్ణికలో జరిగే RuBP కార్బాక్సిలేషన్‌ను ఉత్ప్రేరితం చేసే ఎన్‌జైమ్‌కు హీమ్ ప్రోస్థెటిక్ సముదాయంగా ఉంటుంది
(III) సైటోక్రోమ్ 'C' రిడక్టేజ్ మరియు సైటోక్రోమ్ 'C' ఆక్సిడేజ్ మధ్య ఎలక్ట్రాన్ వాహకం మైటోకాండ్రియా లోపలి పొర యొక్క లోపలి తలానికి అతుక్కొని ఉంటుంది
(IV) థైలకాయిడ్ అవకాశికలో జరిగే నీటి విచ్ఛేదన చర్యకు క్లోరిన్ అవసరం

(1) (III), (IV) (2) (I), (II) (3) (I), (IV) (4) (II), (III)

Rough Work



ZOLLEGE.in

36. Study the following lists concerning the deficiency diseases and role of elements

| List-I | List-II |
|---|---|
| (A) Die-back in citrus | (I) Urease |
| (B) Mottled leaf | (II) Hexokinase |
| (C) Mouse ear in pecan | (III) Nitrogenase |
| (D) Whip tail in cauliflower | (IV) Cytochrome 'C' oxidase |
| | (V) Carboxypeptidase |

మూలకాలు లోపిస్తే కలిగే వ్యాధులు వాటి పాత్ర పరంగా ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) నిమ్మలో డైబాక్ | (I) యూరియేజ్ |
| (B) మచ్చలు గల పత్రం | (II) హెక్సోకైనేజ్ |
| (C) పెకాన్‌లో మౌస్ ఇయర్ | (III) నైట్రోజినేజ్ |
| (D) కాలీఫ్లవర్‌లో కొరడా తోక | (IV) సైటోక్రోమ్ 'C' ఆక్సిడేజ్ |
| | (V) కార్బాక్సిపెప్టిడేజ్ |

The correct match is
ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (V) | (III) | (II) | (IV) |
| (2) | (III) | (II) | (IV) | (I) |
| (3) | (IV) | (V) | (I) | (III) |
| (4) | (IV) | (I) | (III) | (V) |

37. Study the following table showing the components of water potential of four cells of an actively transpiring plant :
చురుకుగా బాష్పోత్సేకం జరుపుకొంటున్న ఒక మొక్కలోని నాలుగు కణాల నీటి శక్మ అనుఘటకాలు ఇవ్వబడిన ఈ క్రింది పట్టికను అధ్యయనం చేయండి :

| Cell కణం | Solute potential ద్రావిత శక్మం (MPa) | Pressure potential పీడన శక్మం (MPa) |
|---|---|---|
| A | –0.68 | 0.42 |
| B | –0.75 | 0.36 |
| C | –0.83 | 0.47 |
| D | –0.57 | 0.29 |

Identify the four cells as root hair, cortical cell, endodermal cell (lacking casparian strips) and pericycle cell respectively in the young root (assuming symplastic water flow through them)
ఈ నాలుగు కణాలను లేత వేరుకు సంబంధించి మూలకేశం, వల్కల కణం, అంతశ్చర్మ కణం (కాస్పేరియన్ బద్దీలు లోపించిన) మరియు పరిచక్ర కణంగా వరసగా గుర్తించండి. (వాటి మధ్య సింప్లాస్ట్ చలనంగా భావించండి)

(1) A, C, B, D (2) B, D, C, A (3) D, A, C, B (4) A, D, C, B

Rough Work



ZOLLEGE.in

B

38. Match the following lists

| List-I | List-II |
|---|---|
| (A) *Salvinia* | (I) Submerged, suspended hydrophyte |
| (B) Lichens | (II) Amphibious plant |
| (C) *Rhizophora* | (III) Heterosporous plant |
| (D) *Utricularia* | (IV) Soil formation |
| | (V) Halophyte |

ఈ క్రింది జాబితాలను జతపరచండి

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) సాల్వీనియా | (I) పూర్తిగా నీటిలో మునిగి అవలంబితంగా ఉండే మొక్క |
| (B) లైకెన్‌లు | (II) ఉభయచర మొక్క |
| (C) రైజోఫోరా | (III) భిన్నసిద్ధబీజత మొక్క |
| (D) యుట్రిక్యులేరియా | (IV) మృత్తిక ఏర్పడటం |
| | (V) ఉప్పు నీటి మొక్క |

The correct answer is

ఇది సరియైన సమాధానము

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (III) | (IV) | (V) | (I) |
| (2) | (III) | (II) | (V) | (I) |
| (3) | (V) | (III) | (IV) | (I) |
| (4) | (V) | (II) | (I) | (III) |

Rough Work



ZOLLEGE.in

39. Identify the wrong pair of statements

(I) During plant succession, some species colonise an area and their populations become more numerous, whereas populations of other species decline and even disappear.

(II) Both hydrarch and xerarch successions lead to mesic conditions.

(III) Secondary succession is a slow process when compared to primary succession.

(IV) In the successive seral stages, there is no change in the diversity of species of organisms.

సరికాని వ్యాఖ్యల జతను గుర్తించండి

(I) మొక్కల అనుక్రమం జరుగునప్పుడు కొన్ని జాతులు స్థిరబడి వాటి జనాభాను అధికం చేసుకొంటాయి. అదే విధంగా కొన్ని జాతులు క్షీణించి లేదా క్రమంగా అదృశ్యమవుతాయి

(II) జలక్రమకం, జలాభావక్రమకం రెండూ కూడా చివరకు మధ్యస్థ స్థితిగా మారతాయి

(III) ప్రాథమిక అనుక్రమంతో పోల్చినప్పుడు, ద్వితీయ అనుక్రమం నెమ్మదిగా జరుగుతుంది

(IV) మాధ్యమిక క్రమకీయ దశలలో జీవజాతుల వైవిధ్యంలో మార్పులు జరగవు

(1) (I), (III) (2) (II), (III) (3) (I), (II) (4) (III), (IV)

---

40. Identify the correct pair of statements

(I) Functions of sieve tubes are controlled by the nucleus of companion cells.

(II) Albuminous cells are present in angiosperms.

(III) In dicot root, the vascular cambium is completely secondary in origin.

(IV) Cylindrical meristems contribute to the formation of primary plant body.

సరియైన వ్యాఖ్యల జతను గుర్తించండి

(I) చాలనీనాళాల విధులను సహకణాల కేంద్రకం నియంత్రిస్తుంది

(II) అల్బ్యుమిన్‌యుత కణాలు ఆవృత బీజాలలో ఉంటాయి

(III) ద్విదళబీజ వేరులో, నాళికా విభాజ్యకణావళి పూర్తిగా ద్వితీయ వృద్ధి సమయంలోనే ఏర్పడుతుంది

(IV) స్థూపాకార విభాజ్య కణజాలాలు మొక్క ప్రాథమిక దేహం ఏర్పడటంలో తోడ్పడతాయి

(1) (II), (III) (2) (I), (III) (3) (III), (IV) (4) (I), (II)

---

Rough Work



ZOLLEGE.in

B

## ZOOLOGY

41. Skin color in man is an example of

(1) Polygenic inheritance
(2) Sex-linked inheritance
(3) Multiple allelism
(4) Pleiotropy

మానవ చర్మం రంగు దీనికి ఉదాహరణ

(1) బహుజన్యు అనువంశికత
(2) లింగ సహలగ్న అనువంశికత
(3) బహుళయుగ్మ వికల్పత
(4) ప్లియోట్రోపి

---

42. Match the following

| List-I | List-II |
|---|---|
| (A) African sleeping sickness | (I) Sacculina |
| (B) Dumdum fever | (II) Haemophilus influenzae |
| (C) Pneumonia | (III) Leishmania donovani |
| (D) Parasitic castration | (IV) Trypanosoma gambiense |
| | (V) Leishmania tropica |

క్రిందివానిని జతపరుచుము

| పట్టిక-I | పట్టిక-II |
|---|---|
| (A) ఆఫ్రికన్ అతినిద్రా వ్యాధి | (I) సాక్యులినా |
| (B) డండం జ్వరం | (II) హీమోఫిలస్ ఇన్‌ఫ్లూయెంజా |
| (C) న్యుమోనియా | (III) లీష్మానియా డోనావాని |
| (D) పరాన్నజీవి కాస్ట్రేషన్ | (IV) ట్రిపనోసోమా గాంబియన్సి |
| | (V) లీష్మానియా ట్రాపికా |

The correct answer is

ఇది సరియైన సమాధానము

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (IV) | (III) | (I) | (V) |
| (2) | (IV) | (III) | (II) | (I) |
| (3) | (III) | (IV) | (II) | (I) |
| (4) | (III) | (I) | (II) | (IV) |

---

**Rough Work**



ZOLLEGE.in

43. Ther inner thing of the ducts of sweat glands and pancreatic duct is formed by this epithelium

(1) Pseudostratified (2) Stratified cuboidal

(3) Stratified non-keratinised squamous (4) Transitional

స్వేదగ్రంథులు మరియు క్లోమ గ్రంధి నాళాల లోపలి తలం ఈ ఉపకళ ద్వారా ఏర్పడుతుంది

(1) మిధ్యాస్తరిత (2) స్తరితఘనాకార

(3) స్తరిత, కెరటిన్ రహిత శల్కల (4) మధ్యాంతర

---

44. Match the following

| List-I | List-II |
|---|---|
| (A) Jim Corbett National Park | (I) Gujarat |
| (B) Kaziranga National Park | (II) Andhra Pradesh |
| (C) Mahavir Harina Vanasthali National Park | (III) Rajasthan |
| (D) Keoladeo Ghana National Park | (IV) Uttarakhand |
| | (V) Assam |

క్రింది వానిని జతపరుచుము

| పట్టిక-I | పట్టిక-II |
|---|---|
| (A) జిమ్‌కార్బెట్ జాతీయ పార్కు | (I) గుజరాత్ |
| (B) కజిరంగా జాతీయ పార్కు | (II) ఆంధ్ర ప్రదేశ్ |
| (C) మహావీర్ హరిణ వనస్థలి జాతీయ పార్కు | (III) రాజస్థాన్ |
| (D) కియోలడియా ఘనా జాతీయ పార్కు | (IV) ఉత్తరాఖండ్ |
| | (V) అస్సాం |

The correct answer is

ఇది సరియైన సమాధానము

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (IV) | (V) | (II) | (III) |
| (2) | (II) | (V) | (IV) | (III) |
| (3) | (II) | (I) | (III) | (IV) |
| (4) | (IV) | (I) | (II) | (V) |

Rough Work



ZOLLEGE.in

45. Males produce sperms by mitosis in

(1) Lepisma (2) Periplaneta americana
(3) Apis mellifera (4) Drosophila melanogaster

ఏ జీవిలో సమవిభజన ద్వారా శుక్రకణాలు ఏర్పడుతాయి

(1) లెపిస్మా (2) పెరిప్లానెటా అమెరికానా
(3) ఎపిస్ మెల్లిఫెరా (4) డ్రోసోఫిలామెలనోగాస్టర్

---

46. The protozoan with heliopodia as locomotory structures

(1) Euglypha (2) Actinophrys (3) Entamoeba (4) Elphidium

హీలియోపోడియాలు చలనావయవాలుగా కలిగిన ప్రోటోజోవా జీవి

(1) యూగ్లైఫా (2) ఏక్టినోఫ్రిస్ (3) ఎంటమీబా (4) ఎల్ఫిడియం

---

47. In the following functional human lung studies, identify the total lung capacity

(A) Inspiratory capacity (IC)
(B) Functional residual capacity (FRC)
(C) Vital capacity (VC)
(D) Inspiratory reserve volume (IRV)
(E) Residual volume (RV)
(F) Expiratory reserve volume (ERV)
(G) Tidal volume (TV)

మానవుని క్రియాశీల ఊపిరితిత్తికి సంబంధించిన ఈ క్రింది అధ్యయనములు చదివి ఊపిరితిత్తి యొక్క పూర్తి సామర్థ్య విలువను గుర్తించుము

(A) ఉచ్ఛ్వాస సామర్థ్యం (IC)
(B) క్రియాత్మక అవశేష సామర్థ్యం (FRC)
(C) వైటల్ సామర్థ్యం (VC)
(D) ఉచ్ఛ్వాస నిల్వ ఘనపరిమాణం (IRV)
(E) అవశేష ఘనపరిమాణం (RV)
(F) నిశ్వాస నిల్వ ఘనపరిమాణం (ERV)
(G) టైడల్ వాల్యూమ్ (TV)

The correct answer is

ఇది సరియైన సమాధానము

(1) (C) + (E) (2) (D) + (F) (3) (A) + (D) (4) (B) + (C)

---

**Rough Work**



ZOLLEGE.in

48. A Molluscan with calcareous spicules is
(1) Chaetoderma (2) Lepidopleurus (3) Doris (4) Neopilina
కాల్కేరియస్ కంటకాలను కలిగిన మలస్కాజీవి
(1) కీటోడెర్మా (2) లెపిడోప్లూరస్ (3) డోరిస్ (4) నియోపిలైనా

49. Proteus anguinus is an example for
(1) Photokinesis
(2) Circannular Rhythms
(3) Effect of light on Pigmentation
(4) Phototaxis
ప్రోటియస్ అంగ్వ్యానస్ దీనికి ఉదాహరణ
(1) కాంతి అనుగమనం
(2) వార్షిక లయలు
(3) వర్ణంపై కాంతి ప్రభావం
(4) కాంతి అనుచలనం

50. Male heterogametic sex, XX, XO type of sex determination is found in
(1) Drosophila
(2) Butterflies
(3) Moths
(4) Grasshoppers
పురుష విషమ సంయోగబీజ లింగ, XX, XO రకపు లింగ నిర్ధారణ వీటిలో అగుపించును
(1) డ్రోసోఫిలా
(2) సీతాకోకచిలుకలు
(3) మాత్‌లు
(4) మిడుతలు

51. Choose the functions of sympathetic nervous system
(1) Dilates blood vessels, stimulates salivary secretions
(2) Constricts bronchi and pupil of eye
(3) Increases heart rate, relaxes bronchi
(4) Decreases heart rate, increases peristalisis
సహానుభూత నాడీ వ్యవస్థకు సంబంధించిన విధులను గుర్తించుము
(1) రక్తనాళాల విస్ఫారం, లాలాజలస్రావం అధికం చేయుట
(2) శ్వాసనాళికలను మరియు కంటిపాపను కుంచింప చేయుట
(3) హృదయ స్పందన రేటు పెంచుట, శ్వాసనాళికలను సడలించుట
(4) హృదయ స్పందన రేటు తగ్గించుట, పెరిస్టాలిటిక్ కదలికలు అధికం చేయుట

Rough Work



ZOLLEGE.in

52. Note the following features and choose the ones applicable to wuchereria bancrofti
(A) Coelozoic parasite
(B) Histozoic parasite
(C) Monogenetic parasite
(D) Digenetic parasite
(E) Monomorphic acoelomate parasite
(F) Dimorphic pseudocoelomate parasite
క్రింది లక్షణాలను గమనించి ఉకరేరియా బాంక్రాఫ్టికు వర్తించే లక్షణాలను గుర్తించుము
(A) కుహర పరాన్నజీవి
(B) కణజాల పరాన్నజీవి
(C) ఏకాతిథేయి పరాన్నజీవి
(D) ద్వి అతిథేయి పరాన్నజీవి
(E) ఏకరూప శరీర కుహరరహిత పరాన్నజీవి
(F) ద్విరూప మిధ్యా శరీర కుహర పరాన్నజీవి
(1) (B), (C), (E) (2) (B), (C), (F) (3) (B), (D), (F) (4) (A), (C), (F)

53. Minisatellites or VNTR's are used in
(1) gene mapping
(2) DNA fingerprinting
(3) Polymerase chain reaction (PCR)
(4) gene therapy
వేటిలో మినిసాటిలైట్లు లేదా VNTRలను ఉపయోగించెదరు
(1) జన్యు మాపింగ్
(2) DNA ఫింగర్ ప్రింటింగ్
(3) పాలిమరేస్ శృంఖల చర్య (PCR)
(4) జన్యు చికిత్స

54. Emulsified fats are digested by
(1) Pancreatic juice and intestinal juice
(2) Gastric juice and pancreatic juice
(3) Bile juice and intestinal juice
(4) Pancreatic juice and bile juice
ఎమల్సీకరణం చెందిన కొవ్వు పదార్థాలు వీటివలన జీర్ణక్రియ చెందును
(1) క్లోమరసము మరియు ఆంత్రరసము
(2) జఠరరసము మరియు క్లోమరసము
(3) పైత్యరసము మరియు ఆంత్రరసము
(4) క్లోమరసము మరియు పైత్యరసము

55. The factor which initiates the intrinsic pathway of blood clotting and triggers cascade reaction is
(1) Hageman's factor
(2) Anti-haemophilic factor
(3) Christmas factor
(4) Stuart-Prower factor
అంతర్గతపథంను ప్రోత్సహించి జలపాత చర్యను ఉత్తేజపరుచు రక్తస్కందన కారకము ఏది?
(1) హాజీమన్ కారకం
(2) యాంటీహీమోఫిలిక్ కారకం
(3) క్రిస్మస్ కారకం
(4) స్టూవర్ట్-ప్రోవర్ కారకం

**Rough Work**



ZOLLEGE.in

56. In which "Assisted Reproductive Technology" (ART), "Test Tube Baby" procedure is applied ?
(1) Zygote-intrafallopian transfer (ZIFT)
(2) Gamete intrafallopian transfer (GIFT)
(3) Intracytoplasmic sperm injection (ICSI)
(4) In vitro fertilization and embryo transfer (IVFET)

"ప్రత్యుత్పత్తి సహాయక సాంకేతికత" (ART) విధానంలో "టెస్ట్ ట్యూబ్ బేబి" (పరీక్షనాళిక శిశువు) ఏర్పడుటకు ఏ పద్ధతిని అవలంబిస్తారు?
(1) ఫాలోపియన్ నాళాంతర సంయుక్త బీజ బదిలీ (ZIFT)
(2) ఫాలోపియన్ నాళాంతర సంయోగ బీజ బదిలీ (GIFT)
(3) కణజీవ ద్రవ్యంలోకి శుక్రకణాలను ఇంజెక్ట్ చేయడం (ICSI)
(4) శరీర బాహ్య ఫలదీకరణం - పిండమార్పిడి (IVFET)

---

57. Choose the correct statements with reference to organic evolution
(A) Flippers of whale and wing of bat exhibit analogy
(B) Wing of butterfly and wing of bird exhibit homology
(C) Organs with dissimilar structure are called analogous organs
(D) Organs with similar structure and origin are called homologous organs

(1) (C) and (D) (2) (A) and (C) (3) (B) and (D) (4) (A) and (B)

జీవపరిణామమునకు సంబంధించిన సరియైన వ్యాఖ్యలను గుర్తించుము
(A) తిమింగలము తెడ్డు చెయ్యి మరియు గబ్బిలము రెక్క అనాలజీను ప్రదర్శిస్తాయి
(B) సీతాకోకచిలుక రెక్క మరియు పక్షి రెక్క హోమోలజీను ప్రదర్శిస్తాయి
(C) నిర్మాణ భిన్నత్వము గల అవయవాలను క్రియాసామ్య అవయవాలంటారు
(D) ఒకే విధమైన పుట్టుక మరియు నిర్మాణము కలిగిన అవయవాలను నిర్మాణ సామ్య అవయవాలంటారు

(1) (C) మరియు (D) (2) (A) మరియు (C) (3) (B) మరియు (D) (4) (A) మరియు (B)

---

58. With reference to Phylum Echinodermata, identify the classes which have Pedicillariae.
(1) Ophiuroidea and Holothuroidea
(2) Crinoidea and Holothuroidea
(3) Holothuroidea and Echinoidea
(4) Asteroidea and Echinoidea

ఎకైనోడెర్మాటా వర్గానికి సంబంధించి పెడిసిల్లేరియాలను కలిగిన విభాగాలను గుర్తించుము
(1) ఒఫియురాయిడియా మరియు హోలోథురాయిడియా
(2) క్రైనాయిడియా మరియు హోలోథురాయిడియా
(3) హోలోథురాయిడియా మరియు ఎకినాయిడియా
(4) ఏస్టరాయిడియా మరియు ఎకినాయిడియా

---

Rough Work



ZOLLEGE.in

59. Dense regular connective tissue is present in
(1) Pericardium and heart valves (2) Ligaments and tendons
(3) Joint capsule and Wharton's jelly (4) Periosteum and endosteum
సాంద్రీయ క్రమయుత సంయోజక కణజాలం వీటిలో ఉండును
(1) హృదయావరణ పొర మరియు గుండె కవాటాలు
(2) బంధకములు మరియు స్నాయు బంధనములు
(3) కీళ్ళ గుళిక మరియు వార్టన్ జెల్లి
(4) పర్యస్థిక మరియు ఎండాస్థియం

---

60. The secondary stem cells that produce Neutrophils is
(1) Erythrocyte committed progenitor (2) Granulocyte-monocyte progenitor
(3) B-cell committed progenitor (4) Megakaryoblast
న్యూట్రోఫిల్స్‌ను ఉత్పన్నము చేయు ద్వితీయ మూలకణాలు
(1) ఎరిత్రోసైట్ కమిటెడ్ ప్రొజెనిటర్ (2) గ్రాన్యులోసైట్-మోనోసైట్ ప్రొజెనిటర్
(3) B-సెల్ కమిటెడ్ ప్రొజెనిటర్ (4) మెగాకారియో బ్లాస్ట్

---

61. Match the following

| Set-I | Set-II |
|---|---|
| (A) Natural active immunity | (I) Develops due to vaccination |
| (B) Natural passive immunity | (II) Anti-rabies serum |
| (C) Artificial active immunity | (III) Acquired after smallpox infection |
| (D) Artificial passive immunity | (IV) Transferred from mother to child |

క్రిందివానిని జతపరుచుము

| పట్టిక-I | పట్టిక-II |
|---|---|
| (A) సహజ క్రియాశీల రోగనిరోధకత | (I) టీకాల ద్వారా వృద్ధిచెందును |
| (B) సహజ స్తబ్ధ రోగనిరోధకత | (II) యాంటీ-రాబిస్ సీరం |
| (C) కృత్రిమ క్రియాశీల రోగనిరోధకత | (III) మశూచి సోకిన పిమ్మట ఏర్పడును |
| (D) కృత్రిమ స్తబ్ధ రోగనిరోధకత | (IV) తల్లి నుండి బిడ్డకు బదిలీ అవుతుంది |

The correct match is
ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (III) | (IV) | (II) | (I) |
| (2) | (IV) | (III) | (I) | (II) |
| (3) | (III) | (I) | (IV) | (II) |
| (4) | (III) | (IV) | (I) | (II) |

---

**Rough Work**



ZOLLEGE.in

62. Match the following

| List-I | List-II |
|---|---|
| (A) Zygomatic bone | (I) Keystone bone of cranium |
| (B) Lacrimal bones | (II) Cheek bone of cranium |
| (C) Parietal bones | (III) Smallest bone of face |
| (D) Sphenoid bone | (IV) Roof of cranium |
| | (V) Floor of cranium |

క్రిందివానిని జతపరుచుము

| పట్టిక-I | పట్టిక-II |
|---|---|
| (A) జైగోమాటిక్ ఎముక | (I) క్రేనియంలో కీలకమైన ఎముక |
| (B) అశ్రు అస్థులు | (II) కపాలంలోని చెంప ఎముకలు |
| (C) కుడ్యాస్థులు | (III) ముఖ భాగంలో అతి చిన్న ఎముక |
| (D) స్ఫేనకీయం | (IV) కపాల కుహరం పైకప్పు |
| | (V) కపాల పీఠ భాగం |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (II) | (III) | (IV) | (V) |
| (2) | (I) | (III) | (V) | (II) |
| (3) | (II) | (III) | (IV) | (I) |
| (4) | (II) | (IV) | (I) | (III) |

63. The muscles of human eye receive impulses by the innervation of these cranial nerves

మానవుని కంటి కండరాలకు ప్రచోదనాలను నాడీ ప్రసారము చేయు కపాలనాడులు

(1) IX, X, IV (2) VI, III, X (3) III, IV, X (4) III, IV, VI

Rough Work



ZOLLEGE.in

B

64. Match the following

| List-I | List-II |
|---|---|
| (A) Leydig cells | (I) Carry sperms from seminiferous tubules to vasa efferentia |
| (B) Sertoli cells | (II) Nourish sperms |
| (C) Rete testis | (III) Secretion of testosterone |
| (D) Corpus luteum | (IV) Secretion of progesterone |
| | (V) Secretion of oxytocin |

క్రిందివానిని జతపరుచుము

| పట్టిక-I | పట్టిక-II |
|---|---|
| (A) లీడిగ్ కణాలు | (I) శుక్ర కణాలను శుక్రోత్పాదక నాళికల నుండి శుక్రనాళికలలోని చేరవేయును |
| (B) సెర్టోలి కణాలు | (II) శుక్ర కణాలను పోషించును |
| (C) రీటె ముష్కం | (III) టెస్టోస్టిరాన్‌ను స్రవించును |
| (D) కార్పస్ లూటియం | (IV) ప్రొజెస్టిరాన్‌ను స్రవించును |
| | (V) ఆక్సిటోసిన్‌ను స్రవించును |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (II) | (III) | (I) | (V) |
| (2) | (II) | (III) | (V) | (IV) |
| (3) | (III) | (II) | (I) | (IV) |
| (4) | (III) | (II) | (V) | (IV) |

**Rough Work**



ZOLLEGE.in

65. In the life cycle of Ascaris lumbricoides rhabditiform larva undergoes $2^{nd}$ and $3^{rd}$ moultings in

(1) Small intestine (2) Liver

(3) Heart (4) Alveoli of lungs

అస్కారిస్ లుంబ్రికాయిడిస్ జీవిత చక్రంలో రాబ్డిటిఫార్మ్ డింభకము 2వ మరియు 3వ నిర్మోచనాలు ఇచ్చట జరుపుకొనును

(1) చిన్న పేగు (2) కాలేయము

(3) గుండె (4) ఊపిరితిత్తులలోని వాయు కోశాలు

---

66. **Statement (S) :** Lancelets are jawless, primitive fish like vertebrates.

**Reason (R) :** In lancelets notochord, tubular nerve cord and pharyngeal gill slits are present throughout their life.

The correct answer is

(1) Both (S) and (R) are correct and (R) is not the correct explanation to (S).

(2) (S) is correct but (R) is wrong.

(3) (S) is wrong but (R) is correct.

(4) Both (S) and (R) are correct and (R) is the correct explanation to (S).

వ్యాఖ్య (S) : లాన్స్‌లెట్‌లు దవడలు లేని చేపలలాంటి ప్రాథమిక సకశేరుకలు.

కారణం (R) : లాన్స్‌లెట్లయందు పృష్ఠవంశం, నాళికాయుత నాడీదండం మరియు గ్రసనీమొప్ప చీలికలు జీవితాంతం ఉంటాయి.

ఇది సరియైన సమాధానం

(1) (S) మరియు (R) రెండూ సరియైనవి కాని, (S)కు (R) సరియైన వివరణ కాదు.

(2) (S) సరియైనది కాని (R) సరియైనది కాదు.

(3) (S) సరియైనది కాదు కాని (R) సరియైనది.

(4) (S) మరియు (R) రెండూ సరియైనవి, (S)కు (R) సరియైన వివరణ.

---

**Rough Work**



ZOLLEGE.in

B

67. Match the following with reference to Adaptations

| List-I | List-II |
|---|---|
| (A) Sea gulls | (I) Chloride secreting glands |
| (B) Kangaroo rat | (II) Water cells in rumen |
| (C) Turtles | (III) Salt excreting glands |
| (D) Salmon | (IV) Oxidation of fats to generate water |
| | (V) Anadromous migration |

అనుకూలతలకు సంబంధించిన ఈ క్రిందివానిని జతపరుచుము

| పట్టిక-I | పట్టిక-II |
|---|---|
| (A) సీ గల్స్ | (I) క్లోరైడ్‌ను స్రవించే గ్రంథులు |
| (B) కంగారు ఎలుక | (II) ప్రథమ ఆమాశయంలో నీటి కణాలు |
| (C) తాబేళ్ళు | (III) లవణ విసర్జన గ్రంథులు |
| (D) సాల్మన్ | (IV) కొవ్వుని ఆక్సీకరణ చేయడం ద్వారా నీటి ఉత్పత్తి |
| | (V) అనాడ్రామస్ వలస |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (III) | (IV) | (I) | (V) |
| (2) | (II) | (IV) | (III) | (I) |
| (3) | (III) | (II) | (I) | (V) |
| (4) | (II) | (III) | (IV) | (I) |

68. Which of the following helps to maintain species diversity in a community ?

(1) Facultative parasites (2) Omnivores

(3) Predators (4) Herbivores

ఒక సమాజంలోని జాతుల వైవిధ్యాన్ని నిర్వహించడంలో తోడ్పడునవి క్రింది వానిలో ఏవి?

(1) వైకల్పిక పరాన్న జీవులు (2) సర్వభక్షకాలు

(3) పరభక్షకాలు (4) వృక్షభక్షకాలు

Rough Work



ZOLLEGE.in

69. Which one of the following is the first step in allopatric speciation ?

(1) Polyploidy (2) Geographic isolation

(3) Hybridization (4) Genetic drift

అల్లోపాట్రిక్ స్పిసియేషన్ (జాతుల ఉత్పత్తి)లో మొదటి మెట్టు ఏది?

(1) పాలిప్లాయిడీ (బహుంశస్థితిక) (2) భౌగోళిక వివక్తత

(3) సంకరణం (4) జెనెటిక్ డ్రిఫ్ట్

---

70. In Periplaneta, which one of the following helps to nourish the sperms ?

(1) Utriculi brevores (2) Ejaculatory duct

(3) Vas deferens (4) Utriculi majores

పెరిప్లానెటాలో ఈ క్రిందివానిలో ఏవి శుక్రకణాల పోషణకు దోహదపడతాయి

(1) యుట్రిక్యులై బ్రివోర్స్ (2) స్ఖలనవాళం

(3) శుక్రవాహిక (4) యుట్రిక్యులై మెజోర్స్

---

71. In Periplaneta, ductus ejaculatorius of male reproductive system lies in

(1) $6^{th}$ segment (2) $7^{th}$ segment (3) $8^{th}$ segment (4) $5^{th}$ segment

పెరిప్లానెటాలో పురుష ప్రత్యుత్పత్తి వ్యవస్థయందు మధ్యస్థ స్ఖలన నాళం దీనిలో ఉండును

(1) 6వ ఖండితం (2) 7వ ఖండితం (3) 8వ ఖండితం (4) 5వ ఖండితం

---

72. The type of syngamy seen in Trychonympha is

(1) Conjugation (2) Hologamy

(3) Anisogamy (4) Isogamy

ట్రైకోనింఫాలో అగుపించు సంయుక్త సంయోగ రకము

